

ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి నల్గొండ జిల్లా

గురువారం 11-06-2026 | పేజీలు :08

## డ్రగ్స్ పై విస్తృత తనిఖీలు

**సూర్యాపేట జూన్ 10 (విజన్ ఆంధ్ర)**



డ్రగ్స్ వినియోగం మరియు అక్రమ తరలిపు నివారణలో బాగంగా జిల్లా ఎస్పి నరసింహ ఉత్తర్వులపై, డిఎస్పి ప్రసన్నకుమార్ ఆదేశాల మేరకు చివ్వెంల మండలం గుంపుల శివారు యందు సారంగి హోటల్ సమీపములో జాతీయ రహదారి ఎన్ హెచ్ 65 పై వాహన తనికి చేసి, పోలీస్ జాగిలంతో క్షుణ్ణంగా వాహనాలను డ్రగ్స్ మరియు నిషేధిత పదార్థాల తరలింపును తనికి చేయనైనది, ఇట్టి వాహన తనిఖీ యందు చివ్వెంల ఎస్ ఐ మహేశ్వర్ మరియు సిబ్బంది, సూర్యాపేట జిల్లా డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు, ఇట్టి సంద ర్భంలో చట్ట వ్యతిరేకంగా ఎవరు కూడా నిషేదిత డ్రగ్స్,మాదక ద్రవ్యాలు ఉపయో గిం చడం,తరలించిన వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని సూచించారు.

## ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి

### రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్

**భూదాన్ పోచంపల్లి, మే 11 (విజన్ ఆంధ్ర)**



పోచంపల్లి మండలం పరిధిలోని దేశముఖి గ్రామంలో బుధవారం రోడ్డు భద్రతపై గ్రామసభ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికిలిభువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత బాధపడటంకంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని తెలియజేసారు ముఖ్యంగా యువత ర్యాష్ డ్రైవింగ్, అతివేగంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. హెల్మెట్ కేవలం జరిమానాల నుంచి తప్పించు కోవడానికి కాదు, ప్రాణ రక్షణ కోసం ఉపయోగించాల్సిన భద్రతా కవచం. వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ మాట్లాడడం లేదా ఫోన్ వినియోగిం చడం ప్రమాదాలకు ప్రధాన కారణంగా (మిగతావార్త 2వ పేజీలో )

## ముస్లిం మైనార్టీలకు నాణ్యమైన విద్య అందిస్తాం





### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండలో ఉర్దూ మీడియం ప్రైమరీ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, జూన్ 10 (విజన్ ఆంధ్ర)**

తమ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు రిజర్వేషన్‌తో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా టోగ్రఫీశాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్కలో రూ. 44 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఉర్దూ మీడియం ప్రైమరీ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నూతనంగా నిర్మించనున్న ఉర్దూ మీడియం ప్రైమరీ పాఠశాల నిర్మాణ పనులు రేపటి నుండి ప్రారంభమవుతాయని, అవసం మైతే కోటి రూపాయల వరకు ఖర్చు చేసి మంచి భవనాన్ని నిర్మిస్తామని మంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం విద్యకు,వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఉర్దూను రెండవ భాషగా చేయడం జరిగిందని మంత్రి గుర్తు చేశారు. సచార్ కమిటీ సిఫారసుల మేరకు ముస్లిం మైనార్టీలకునాలుగుశాతం రిజర్వేషన్లు కల్పించామని తెలిపారు. విద్య, ఉద్యో గాలలో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తూనే,నాణ్యమైన విద్యను అందించేం దుకు తాను కృషి చేస్తున్నట్లు చెప్పారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కంప్యూటర్ విద్యతో పాటు ఏఐ శిక్షణ కూడా ఇస్తున్నామని,ఈ అవకాశాన్ని ముస్లిం మైనార్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే బొట్టుగూడ పాఠశాలలో సైతం చిన్న తరగతుల నుండే విద్యార్థులకు ఏఐలో శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఉర్దూ మీడియం ప్రైమరీ స్కూల్‌ను కూడా బొట్టుగూడ పాఠశాలలా తీర్చిద్దుతామని మంత్రి వెల్లడించారు. ముస్లిం మైనార్టీల కోసం రూ. 10 కోట్లతో షాదీఖానానిర్మించనున్నామని మంత్రి తెలిపారు. పట్టణ ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే కార్పొరేటర్ల దృష్టికి తీసుకురావాలని,లేదంటే తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పేద ముస్లిం మైనార్టీలకు ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని,అలాగే ఎక్కడైనా స్థలం ఉంటే ఇల్లు నిర్మించి ఇస్తామని మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ,తమ ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని (మిగతావార్త 2వ పేజీలో )

## గోలన్‌కొండ గ్రామంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పర్యటన

### అంగన్వాడీ, పాఠశాల, హెల్త్ సబ్‌సెంటర్‌లలో సదుపాయాలపై సమీక్ష

**ఆలేరు, జూన్ 10 (విజన్ ఆంధ్ర):**

ఆలేరు మండలం గోలన్‌కొండ గ్రామంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పర్యటించి అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలు, హెల్త్ సబ్‌సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో అమలవుతున్న ఆరోగ్య, విద్యా సేవలపై సమగ్రంగాసమీక్ష నిర్వహించారు. మొదటగాఅంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ఆర్‌బీఎస్‌కే కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు నిర్వహిస్తున్న ఆరోగ్య స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించారు. పిల్లలకు నిర్వహిస్తున్న పరీక్షలు, అనంతరం అందిస్తున్న చికిత్సల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులు ప్రతి నెలా తప్పనిసరిగా పిల్లల ఎత్తు,బరువు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే చిన్నారుల తల్లులు క్రమం తప్పకుండా హిమోగ్లోబిన్ పరీక్షలు చేయించుకోవాలని, తల్లులు ఆరోగ్యంగా ఉంటేనే పిల్లల ఎదుగు దల, ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం నిర్మాణ దశలో నిలిచిపోయిన నూతన అంగన్వాడీ భవనాన్ని పరిశీలించి, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకు



రావడానికి చర్యలు చేపడతామని తెలిపారు. తదుపరి గ్రామంలోని ప్రాథ మిక పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, నిర్మాణం పూర్తయినా ప్రారంభం కాని డైనింగ్ హాల్, నూతన తరగతి గదులను పరిశీలించారు. ప్రారంభంలో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని, పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. బడి బాట కార్యక్రమం అమలు తీరును తెలు సు కుని, ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సదుపాయాలు, బోధన నాణ్యత, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం గురించి (మిగతావార్త 2వ పేజీలో )

## నల్గొండ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నాం

### రైతు సంక్షేమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, జూన్ 10 (విజన్ ఆంధ్ర)**

నీటిపారుదల,రహదారులు, వ్యవసాయం ఇలా అన్ని రంగాల్లో నల్గొండ జిల్లాను అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రైతు సంక్షేమం ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం (మిగతావార్త 2వ పేజీలో )

## మాదిగ విద్యార్థులు వర్గీకరణ ఫలాలు అందిపుచ్చుకోవాలి

**చిలుకూరు జూన్ 10 (విజన్ ఆంధ్ర )**



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు గో టు విలేజ్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీ ఎస్ మండల అధ్యక్షులు మల్లెపంగు సూరిబాబు మాదిగ ఆధ్వర్యంలో మండల కేంద్రం జె.జె.ఆర్ కాలనీ లో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, ఎం ఇ ఎఫ్ అనుబంధ సంఘాల మండల సన్నాహక సమావేశం బుధవారం నిర్వ హించడం జరిగింది,ఈ కార్యక్రమనికి అతిథులుగా చిలుకూరు మండల ఇన్చార్జి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు మాదిగ, వడ్డేపల్లి కోటేష్ మాదిగ లు పాల్గొని మాట్లాడుతూమంద కృష్ణ మాదిగ నాయ కత్వంలో సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను గ్రామా లలో వున్న మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించేలా చైతన్య పరచడం కోసం ఏర్పాటు చేయడం జరి గింది అన్నారు.జాతి ఆత్మగౌరవ పతాకమైన ఎమ్మార్పీఎస్ దిమ్మెలను ప్రతి గ్రామంలో నిర్మాణం చేసుకొనిజూలై 7న తేదీన జరిగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామాలలో పెద్ద ఎత్తున పండగ వాతా వరణం లో చేపట్టాలని అన్నారు. మే 25 నుండి జులై 5 వరకు కొనసాగే గో టు విలేజ్ 40 రోజుల కార్యక్రమం సందర్భంగా ప్రతి గ్రామాలలో జాతిని సంఘటితం చేస్తూ ప్రచారాలలో పాల్గొని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతిని అభివృద్ధి పథంలో నడిపించే విధం గా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా నాయకులు మేరిగా రామారావు, ఎం ఎస్ పి మండల నా యకులు ముదిగొండ బాలు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు జిల్లా శ్రీను, మల్లె పంగు చిరంజీవి,కందుకూరి వెంకటేశ్వర్లు, కందుకూరి పెద్ద వెంకటేశ్వర్లు, ముదిగొండ గురవయ్య, సిద్దెల రాములు, కందుకూరి వీరయ్య, కందాల లచ్చయ్య, విద్యార్థులు ముదిగొండ ఉదయ్, నందిగామ తిరుపయ్య, ముదిగొండ అంజి, కందుకూరి అంజి,నందిపాటి వినోద్, ముదిగొండ సతీష్, కందుకూరు అఖిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

**భువనగిరి, జూన్ 10(విజన్ ఆంధ్ర):**



అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) యాదాద్రి భువనగిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలలో భర్తీ చేయాలను కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అధికారికి మెమోరాండం ఇచ్చి, ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్,పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల అధిక ఫీజులతో విద్యార్థులను మరియు తల్లిదండ్రులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నాయని ఫీజులు కట్టలేక విద్యార్థులు చదువుకోలేని పరిస్థితులు ఈ రాష్ట్రంలో ఉన్నాయని వెంటనే ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలుచేసివిద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రం లో లక్షలాదిమంది యువత ఉన్నత విద్య పూర్తి చేసి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటి భర్తీ ప్రక్రియ మాత్రం ఆశించిన స్థాయి లో జరగడం లేదని దీంతో నిరుద్యోగ యువత తీవ్ర నిరాశకు గురవుత న్నా రన్నారుఅలాగే ప్రభుత్వ పాఠశాలలో,కళాశాలలో అధ్యాపక కొరత, మౌలిక సమస్యలతో విద్యాసంస్థలను బలహీనపరుస్తున్నాయన్నారు వెంటనే ఖాళీగా ఉన్నటువంటి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాలకు బదులుగా శాశ్వత ఉద్యోగాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి నహీం,మొగుళ్ళ శేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు నరసింహ చారి, బత్తిని నరేష్, బెల్లి నగేష్,అంతటి రాము పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నాం

రైతుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయం ఇందిరా భవన్లో జిల్లా అధికారులతో సాగునీటి ప్రాజెక్టులు,రహదారులు,ధాన్యం సేకరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.నల్గొండ జిల్లా అంతటికి సాగునీరు అందించి జిల్లాను సస్యశ్యామలం చేయడమే లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అందుకోసమే ఏఎంఆర్పీ కాలువల లైనింగ్, బ్రాహ్మణవెల్లెముల, ఎస్ఎల్బీసీ సొరంగం వంటి పనులు చేపట్టినట్లు తెలిపారు.బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు కింద పెండింగ్లో ఉన్న మైనర్లు,సబ్ మైనర్లపై ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.నార్కెట్పల్లి మండలం కొండపాకోని గూడెంలో ఒక రైతు పొలంలో 40 మీటర్ల మేర కాలువ పనులు ఆగిపో యిన విషయం అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా,జిల్లా కలెక్టర్ నిధుల నుంచి రైతుకు నష్టపరిహారం మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించాలని మంత్రి అక్కడికక్కడే ఆదేశించారు. కొండపాకోని గూడెం చెరువు నిండితే దోమలపల్లి చెరువు నిండుతుందని,దీంతో ఇతర చెరువులు నింపుకునేందుకు అవకాశం ఉంటుందని,మండలంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందుతుందని అన్నారు.ధాన్యం సేకరణలో నల్గొండ జిల్లా రాష్ట్రం లో మొదటి స్థానంలో నిలవడం పట్ల మంత్రి జిల్లా కలెక్టర్ను అభి నం దించారు. జిల్లాలో గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో ధాన్యం పండిందని తెలిపారు. అయితే ప్రతి సీజన్లో రైతులు వరినే పండించకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.పంట మార్పిడిపై అధికారులతో పాటు మహిళా సంఘాలు కూడా అవగాహన కల్పించాలని సూచించారు.ఆర్అండ్బీ రహదారులపై సమీక్షసందర్భంగా నార్కెట్పల్లి వద్ద ఆర్వోబీ పనులు చేపట్టేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిగిలిపోయిన భూసేకరణకు సం బంధించి చెల్లింపులు చేసి పీఎన్ జారీ చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పనులు వేగవంతం చేసేందుకు కలెక్టర్ వద్ద ఉన్న నిధులను విని యోగించుకోవాలని జిల్లా కలెక్టర్కు సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి,ఆర్అండ్బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి,పంచాయతీరాజ్ ఈఈ గిరిధర్ రెడ్డి,ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పిచ్చయ్య,పౌర సరఫరాల డీఎం రాంపతి నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## "మరుగుదొడ్డి" లేక మహిళల అవస్థలు

**శాలిగౌరారం, జూన్ 10 (విజన్ ఆంధ్ర):**




దేశవ్యాప్తంగా "స్వచ్ఛ భారత్ --స్వచ్ఛ తెలంగాణ" నినాదాలు మార్మోగు తున్నా, శాలిగౌరారం మండల కేంద్రంలో కనీస పబ్లిక్ మరుగుదొడ్డి సౌకర్యం లేకపోవడం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. ప్రతిరోజూ తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయం, బ్యాంకులు, ఇతర ప్రభుత్వ కార్యా లయాల వద్ద వందలాది మంది రాకపోకలు సాగిస్తుండగా, వారాంతపు సంత రోజున(ప్రతి సోమవారం) వేలాది మంది రైతులు, వ్యాపారులు, కొనుగోలుదారులు మండల కేంద్రానికి చేరుకుంటున్నారు.అయితే ఇంతటి రద్దీ ప్రాంతంలో ప్రజలకు ఉపయోగపడే పబ్లిక్ టాయిలెట్ లేకపోవడంతో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బస్టాండ్లో గంటల తరబడి బస్సుల కోసం వేచి ఉండే మహిళలు, సంతకు వచ్చే ఆడపడుచులు మరుగుదొడ్డి సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారు.కొందరు పొదల మాటున, మరికొందరు కార్యాలయాల గోడల చాటున వెళ్లాల్సిన పరిస్థితి నెలకొనడం ఆందోళన కలిగిస్తోంది.ఈ పరిస్థితి మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే కాకుం డా,అనేక ఆరోగ్య సమస్యలకు కూడా కారణమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కోట్ల రూపాయలతో స్వచ్ఛ భారత్ మిషన్ అమలు చేస్తున్నప్పటికీ, మండల కేంద్రంలోనే ఇలాంటి దుస్థితి కొనసాగడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు."ప్రభుత్వం ఇంటింటికీ మరుగుదొడ్లు నిర్మించాలని ప్రచారం చేస్తోంది. కానీ సంత రోజున మహిళల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంటుంది" అని స్థానిక మహిళలు వాపోతున్నారు.కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పం దించి మండల కేంద్రంలో ఆధునిక పబ్లిక్ టాయిలెట్లు, మహిళలకు ప్రత్యేక మరుగుదొడ్డి యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే మిషన్ భగీరథ నీటి సరఫరాను అనుసంధానించి నిరంతర నీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

## ముస్లిం మైనార్టీలకు నాణ్యమైన విద్య అందిస్తాం

అన్నారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ,విద్య,వైద్యం నినాదంతో ముందుకువెళ్తున్న ఆర్అండ్బీ శాఖ మంత్రి ఆదేశాల మేరకు పేద వారందరికీ నాణ్యమైన విద్య, వైద్యాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఉర్దూ మీడియం ప్రైమరీ స్కూల్ భవన నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అఫీస్ ఖాన్,జిల్లా విద్యాశాఖ అధికారి సుశీంద్రరావు,మౌలానా సిద్దికి,బషీర్,అక్బర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

**డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పరిశీలన..**

అనంతరం మంత్రి కలెక్టర్ కార్యాలయం వెనుకవైపు ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు.చిన్న చిన్న మరమ్మతులన్నీ పూర్తి చేసి జులైలో గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

## ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి

మారుతోంది మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు తీవ్ర విషాదాన్ని ఎదుర్కొం టు న్నాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ను పూర్తిగా నివారించాలి. ట్రాఫిక్ నిబంధన లు ప్రజలను ఇబ్బంది పెట్టడానికి కాదు, వారి ప్రాణాలను కాపాడటానికి రూపొందించబడ్డాయి. ప్రతి కుటుంబం తమ ఇంటి సభ్యులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి ప్రమాదాల నివారణకు సహకరించాలని సూచించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత ప్రతి ప్రాణం అమూల్యం అని నినదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ సంబంధిత ఉన్నతాధికారులు, స్థానిక సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు,

## గోలన్కొండ గ్రామంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పర్యటన

ప్రజలకు అవగాహన కల్పించి మరింత మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా కృషి చేయాలని సూచించారు.అనంతరం గ్రామంలోని హెల్త్ సబ్సెంటర్ను సందర్శించి సిబ్బంది వివరాలు, ఆశా కార్యకర్తల సంఖ్య, రోజువారీ ఓపీ సేవలను పరిశీలించారు. రిజిస్టర్లను తనిఖీ చేసి, నిర్వహిస్తున్న వైద్య పరీక్షల గురించి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్య పర్యవేక్షణ, నెలవారీ వైద్య పరీక్షలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరుగుతున్న ప్రసవాల సంఖ్య, నార్మల్ డెలివరీల శాతం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. నార్మల్ డెలివరీల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా కార్యకర్తలు, ఆయాలు గర్భిణీలతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**దేవరకొండ, జూన్ 10 (విజన్ ఆంధ్ర):**



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ సూచించారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డ్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన 246 మందికి రూ.2.46 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థికంగా అండగా నిలిచే గొప్ప సంక్షేమ పథకాలే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలన్నారు. వివాహ ఖర్చుల భారం కారణంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు అవగాహన పెంచుకొని, అర్హులైన వారు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకుని ప్రయోజనం పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనావాసాల మధ్య సెల్ టవర్ వద్దు

**పెన్‌పహాడ్, జూన్ 10( విజన్ ఆంధ్ర ):**



గ్రామ నివాస ప్రాంతాల మధ్య మొబైల్ సెల్ టవర్ ఏర్పాటుపై పెన్‌పహాడ్ గ్రామ ప్రజలు తిరుగుబాటు జెండా ఎగరేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఇండ్ల మధ్య నిర్మిస్తున్న ఈ సెల్ టవర్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు ఏకతాటిపైకి వచ్చారు.బుధవారం అత్యంత ఉత్కంఠభరితంగా జరిగిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" గ్రామ సభలో ఈ అంశంపై ప్రధాన చర్చ జరిగింది. గ్రామ సర్పంచ్ ఒగ్గు రవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి స్థానిక ప్రజలు, మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.ఈ సభలో సర్పంచ్ ఒగ్గు రవి ప్రజల నిర్ణయం కొరకు... "మన గ్రామంలో నివాసాల మధ్య ఈ సెల్ టవర్ నిర్మాణాన్ని కొనసాగించాలా? వద్దా?" అని బహిరంగంగా అభిప్రాయాన్ని కోరారు. దీనికి స్పందించిన గ్రామస్తులు ఒక్కసారిగా ఉవ్వెత్తున లేచారు. సభకు హాజరైన వారిలో 90 శాతానికి పైగా ప్రజలు ఏకగ్రీవంగా చేతులెత్తి, తమ నిరసనను వ్యక్తం చేశారు. జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణం మాకొద్దంటూ ఖరాఖండిగా తేల్చి చెప్పారు. రేడియేషన్ వల్ల భవిష్యత్తులో పిల్లలు, వృద్ధులు తీవ్ర అనారోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం ఉందని, టవర్‌ను గ్రామానికి దూరంగా నిర్మించాలని డిమాండ్ చేశారు.గ్రామ సర్పంచ్ ఒగ్గు రవి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు సానుకూలంగా స్పందించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల నిర్ణయమే సర్వోన్నతమైనదని వారు పేర్కొన్నారు. గ్రామ సభ ఏకగ్రీవంగా తీసుకున్న ఈ సంచలన తీర్పును, ప్రజాభిప్రాయాన్ని తాము పూర్తిగా గౌరవిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజల ఆవేదన ను, ఈ నిరసన తీర్మానాన్ని తూచా తప్పకుండా తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృషి చేసామని వారు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జి సతీష్, షేక్ సైదుల్, షేక్ అలీ సాహెబ్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఎంపీ చామల, ఎమ్మెల్యే కుంభం

**భువనగిరి, జూన్ 10(విజన్ ఆంధ్ర):**



బాధితులకు ఇచ్చిన హామీల మేరకు మానవతా దృక్పథంతో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ,స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నెరవేర్చినారు. వివరాలకు పోతే భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని తారక రామ్ నగర్ కు చెందిన శ్రావణి భర్త రాహుల్ దంపతుల కుమారుడు వేదికల దాడిలో గాయపడి కన్ను కోల్పోయిన విషయం తెలుసుకొని స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే కుమార్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించినారు. అదేవిధంగా మూటకొండూర్ మండలంలోని కాటేపల్లి గ్రామానికి చెందిన గంధం వల్ల ఉపేందర్ ఎస్సీ మరియు ఎస్టీ అట్రాసిటీ బాధితుని కూడా పరామర్శించి తన న్యాయం చేస్తా మని చెప్పి ఈనెల 9వ తేదీన కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో శ్రావణి కి స్త్రీ శిశు సంక్షేమ శాఖలో డేటా ఆపరేటర్ గా మరియు ఆలేరు లోని ఐటిఐ కాలేజీలో ఆఫీస్ అటెండర్ గా ఉద్యోగ పత్రాలను కలెక్టర్ ఆదేశానుసారము మానవత దృక్పథంతో నియామక పత్రాలను అందించినారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తమకు ఇచ్చిన హామీ మేరకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి మరియు స్థానిక ఎమ్మెల్యే కుమార్ రెడ్డికి, ప్రజాప్రతినిధులకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపినారు.

## రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు

**చిలుకూరు, జూన్ 10 (విజన్ ఆంధ్ర )**




రోడ్డు భద్రత నియమాలు పాటించుకుంటే చర్యలు తప్పవు డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా మండలంలో జెర్రిపోతులగూడెం లో రోడ్డు భద్రత అరైవ్అలైవ్ గ్రామసభ కార్యక్రమంలో కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని రోడ్డు భద్రతా నియమాలు, ప్రయాణ సమయంలో వాహనదారులు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు. గ్రామం సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రజల భాగస్వామ్యం ముఖ్యమని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు భద్రత కల్పించడంలో పోలీస్ శాఖ అనుక్షణం కృషి చేస్తుందని శాంతి భద్రతల పరిరక్షణ లో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు వెళుతున్నామని ఆధునిక పోలీసులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పౌరులు సత్ప్రవర్తనతో చట్ట పరిధిలో నడుచుకోవాలని సూచించారు. తగాదాలు,గొడవలు పెట్టుకుంటే కేసుల పాలై ఇబ్బందులు పడతారని హెచ్చరించారు.. సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకునేందుకు చొరవ తీసుకోవాలని సూచించారు. మహిళల భద్రతలో పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యమున పనిచేస్తుందని అన్నారు, ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల గురవ్వకుండా సురక్షితంగా గమ్యం చేరాలని అన్నారు. ఎస్ఐ హనుమా నాయక్ మాట్లాడుతూ మన సమాజంలో యువతను గంజాయి లాంటి మాదకద్రవ్యాలు పట్టిపీడిస్తున్నదని దీనిని క్షేత్రస్థాయిలో నిర్మూలించాల్సిన బాధ్యత అందరికీ ఉన్నదని గుర్తుచేశారు.గంజాయికి సంబంధించిన సమాచా రాన్ని పోలీసువారికి ఇవ్వాలని సూచించారు. ఫోన్లకు సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు, బ్లూ లింకులు అనుసరించి బహుమతులు ఉన్నాయంటే అత్యాశ కు పోయి వ్యక్తిగత వివరాలు అపరిచితులకు ఇచ్చి ఆర్థికంగా నష్టపోవద్దని సైబర్ మోసాలకు గురికావద్దు అని సూచించారు. ప్రజలు సమస్యలపై డయల్ 100 కు సమాచారం ఇచ్చిన వెంటనే ఫిర్యాదుదారుల వద్దకే వచ్చి ఇంటి నుండే కేసులు నమోదు చేసి కేసు పత్రాలను ఫిర్యాదుదారులకు బాధితులకు అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగులోతు లలిత, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా సురకంటి సత్తిరెడ్డి

**బీబీనగర్, జూన్ 10 (విజన్ ఆంధ్ర)**



బీబీనగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా సురకంటి సత్తిరెడ్డి ఎన్నిక య్యారు.బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా రెండొవసారి నియమితులైన సురకంటి సత్తి రెడ్డి గారిని శాలువా తో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియచేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ సందర్భంగా సుర కంటి సత్తిరెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం ఆహార్ నిమిషాలు కష్టపడతానని ప్రతి కార్యకర్తకు తోడ్పడుతుందని అందరికీ అందుబాటులో ఉండి పార్టీ బలోపే దానికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో, పొట్టోల శ్యామ్ గౌడ్ , గడ్డం బాల్ రెడ్డి , బీబీనగర్ పి ఏ సి ఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి ,వాకిటి చంద్రశేఖర్ రెడ్డి , శెట్టి రాములు యాదవ్ ,మధు గౌడ్ , తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 10 విజన్ ఆంధ్ర:**



యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని చిమిర్యాల గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. చిమిర్యాల గ్రామ మాజీ సర్పంచ్ దొనూరి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మల్లేపల్లి మోహన్ రెడ్డికి 60,000, మల్లేపల్లి బాలమణికి 55,000, సుర్వి పద్మ--శంకరయ్యలకు 23,500, దామ ముత్యాలుకి 60,000,ముద్దంగుల ముత్తమ్మకి 11,000, సూర్వి వెంకటయ్యకి 18,000, రూపాయలు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దొనూరి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఆరోగ్య అవసరాల నిమిత్తం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఇలాంటి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చిమిర్యాల గ్రామ ఉప సర్పంచ్ ఉప్పల అండాలు యాదయ్య, వార్డు సభ్యులు దామ మల్లేష్ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కేశాని దిలీప్, కేశాని రాజు,సూర్వి ముత్యాలు, మద్రి ఇస్తారి, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముగింపు సభలో చైర్మన్ శ్రీ వాణి రవికుమార్

**భువనగిరి జూన్ 10(విజన్ ఆంధ్ర):**




భువనగిరి మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో 6, 5, 16, 27, 29, 31, 34, 35 లల్లో నిర్వహించబడుతున్న వార్డు సభ ముగింపు కార్యక్రమాలలో భాగంగా వార్డు నం. 29, 31, 34, 35లలో ముఖ్యఅతిథిగా చైర్పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ , వైస్ చైర్ పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు , మున్సిపల్ కమిషనర్ కే చంద్ర ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వార్డు సభ్యులు సుమయ తబుసం షఫీక్ అహ్మద్ , సరగడ రాజ్యలక్ష్మి అమరేందర్ అధ్యక్షతన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇట్టి ముగింపు సభలలో పట్టణ ప్రజలకు సాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్ రూల్స్, 2026, జల్ సంచయ్ -- జల్ భగీరత పథకం క్రింద ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టుట, మురికి కాలువల శుభ్రం చేయుట, పూడిక తీయు పనులు, వర్షాకాల సంసిద్ధత పై కార్యాచరణ ప్రణాళిక, మంచి నీటి సరఫరా , నిర్వహణ, నీరు నిలువ ప్రాంతాల నివారణ , పారిశుద్ధ్యం, రోడ్ల నిర్వహణ, వీది దీపాలు, మొక్కలు మరియు పర్యావరణ సంరక్షణ కార్యక్రమములు, ఫిర్యాదుల పరిష్కారం వంటి పలు అంశాలపై అవగాహన కల్పించుటకు గాను వార్డు సభలలో చర్చించ వలసిన అవసరం ఉన్నదని అన్నారు. ప్రజలందరూ కూడా ఇట్టి విషయాలలో అవగాహన పెంచుకొని ఇట్టి పనులను వార్డులలో చేపట్టాలని సూచించారు.

## క్రికెట్ కిట్ అందజేత

**గుండాల, జూన్ 10(విజన్ ఆంధ్ర):**

గుండాల మండల కేంద్రంలో గ్రామ ఉప సర్పంచ్ ఆవుల సాయి ప్రసాద్ యువకులకు క్రికెట్ కిట్ పంపిణీ చేశారు. గ్రామ యువకుల అభ్యర్థన మేరకు క్రికెట్‌కు అవసరమైన పరికరాలను అందజేసి క్రీడలను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత మొబైల్ ఫోన్లు, ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసలుగా మారకుండా చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణ, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.గ్రామ యువకులు క్రీడా రంగంలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, వారి అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల గ్రామ యువకులు పాల్గొన్నారు.



## స్వర్ణగిరిలో స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాద పద్మార్చన సేవ

భువనగిరి జూన్ 10(విజన్ ఆంధ్ర):



కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో,శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశు లైనారు. ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకున్నారు.

## డ్రగ్స్ నిర్మూలనకై అవగాహన కల్పిస్తూ మొక్కలు నాటిన నేరేడుచర్ల పోలీసులు

నేరేడుచర్ల, జూన్ 10 విజన్ ఆంధ్ర



సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారిని అంతమొందించడమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ ఈగల్ టీం నేతృత్వంలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా వినూత్న, ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు సంకేతంగా జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో సూర్యాపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కలు నాటారు. దీనిలో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు నేరేడుచర్ల మండలంలో గల ప్రభుత్వ హెల్త్ సెంటర్ నందు స్థానిక ప్రభుత్వ వైద్యులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్ మరియు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి పోలీస్ అధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాము అని ఎస్ఐ అన్నారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువతను, ప్రజలను డ్రగ్స్ భూతం పట్టిపీడిస్తోంది. మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించాల్సిన బాధ్యత కేవలం పోలీస్ శాఖపైనే కాకుండా, సమాజంలోని ప్రతి ఒక్కరిపైనా ఉంది. ప్రజల్లో, ముఖ్యంగా యువతలో విస్తృత అవగాహన కల్పించేందుకే ఈ ప్రత్యేక మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాం. మొక్కలు ఎలాగైతే జీవాన్ని ఇస్తాయో, డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడం కూడా అంతే ముఖ్యం అని చాటిచెప్పడమే మా సంకల్పం మొక్కలు నాటే ఈ వినూత్న కార్యక్రమం ద్వారా డ్రగ్స్ నిర్మూలనకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు, అధికారులు కలిసికట్టుగా పోరాడాలని సూర్యాపేట పోలీస్ పిలుపు నిచ్చింది అన్నారు.

## మాదకద్రవ్యాలు,సైబర్ నేరాలు అరికట్టాలి

చిట్యాల, జూన్ 10 (విజన్ ఆంధ్ర);



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ సర్వీసెస్ డీజీపీ వి.వి. శ్రీనివాసరావుకు నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌కు డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గంజాయి,మాదకద్రవ్యాలు,సైబర్ నేరాల నిర్మూలనకు కఠిన చర్యలు చేపట్టాలని వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ,గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో గంజాయి,ఇతర మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతుండటం ఆందోళనకరమని పేర్కొన్నారు.ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న డ్రగ్స్ వ్యాపారాన్ని అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అలాగే సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడంతో పాటు,ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు,బ్యాంకింగ్ మోసాలపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిం చాలని,నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం,సైబర్ నేరాలపై అప్రమత్తత పెంచడం సమాజం మొత్తానికి బాధ్యత అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు పంది నరేష్,డీవైఎఫ్ఐ నాయ కులు ఆడెపు రమేష్,గోలి సాయికిరణ్, కూరాకుల బాలు పాల్గొన్నారు.

## బడికి పంపితేనే 'ఇందిరమ్మ ఇల్లు'.. గ్రామ సభలో సర్పంచ్ ఒగ్గు రవి తీర్మానం

పెన్‌పహాడ్, జూన్ 10 ( విజన్ ఆంధ్ర ):




తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపే తల్లిదండ్రులకే ఇందిరమ్మ ఇళ్లు సహా ప్రభుత్వ సంక్షేమ పథకాలను కేటాయిస్తామని, బడుల బలోపేతమే తమ ఏకైక లక్ష్యమని పహాడ్ గ్రామ సర్పంచ్ ఒగ్గు రవి సంచలన ప్రకటన చేశారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన 'ప్రజా పాలన ప్రగతి నివేదిక గ్రామసభ' సర్పంచ్ అధ్యక్షతన అత్యంత ఉత్సాహభరితంగా సాగింది. ఈ సభకు స్పెషల్ ఆఫీసర్, ఎంపీఓ బి. రాజేశ్వర్ ముఖ్య పర్యవేక్షకులుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఒగ్గు రవి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులంతా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తు, క్రమశిక్షణే ధ్యేయంగా.. పాఠశాలల పరిసరాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా చూస్తామన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో ఉన్న బెల్టు షాపులను తక్షణమే తొలగించేలా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.స్పెషల్ ఆఫీసర్, ఎంపీఓ బి. రాజేశ్వర్ పర్యవేక్షణలో సాగిన ఈ సభలో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఏపిఎం అంజయ్య, ఏఎస్ఐ రాములు, పంచాయతీ కార్య దర్శి నాగరాజు, కారోబార్ శ్రవణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సొంత మనవళ్లను ప్రభుత్వ బడికి పంపాకే.. మిమ్మల్ని అడుగుతా

## పొట్లపహాడ్ సర్పంచ్ చిన్న లింగయ్య

పెన్ పహాడ్, జూన్ 10 ( విజన్ ఆంధ్ర ):



మాటలు చెప్పడం కాదు.. చేతల్లో చేసి చూపిస్తా అంటున్నాడు ఈ గ్రామ సర్పంచ్! నా మనవడు, మనవరాళ్లను మొదట ప్రభుత్వ బడికే పంపిస్తా.. ఆ తర్వాతే మిమ్మల్ని మీ పిల్లలను సర్కారు బడికి పంపమని కోరుతా అంటూ పొట్లపహాడ్ గ్రామ సర్పంచ్ మేకపోతుల చిన్న లింగయ్య సంచలన ప్రకటన చేశారు. బుధవారం మండలంలోని పొట్లపహాడ్ గ్రామంలో నిర్వహించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' గ్రామసభలో ఆయన తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.సర్పంచ్ చిన్న లింగయ్య అధ్యక్షతన, పర్యవేక్షణ అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ సమక్షంలో ఈ గ్రామసభ అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భం గా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తాము ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ విద్యను, పాఠశాలలను బలోపేతం చేయడమే తమ లక్ష్యమని, అందుకే ప్రజా ప్రతినిధిగా తానే ముందుండి ఆదర్శంగా నిలుస్తానని స్పష్టం చేశారు .గ్రామాభివృద్ధికి అధికారులు, ప్రజలు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగారపు సురేష్, పంచాయతీ సెక్రెటరీ నాగేశ్వరరావు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన జెడ్పీ సీఈవో శోభారాణి

వలిగొండ, జూన్ 10 (విజన్ ఆంధ్ర)



వలిగొండ మండలం సంగెం గ్రామంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి పర్యటించారు ఈ సందర్భంగా గ్రామంలోని జెడ్పి సీఈవో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను తనిఖీ చేసి, నిర్మాణ పనులను అత్యంత ప్రాధాన్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం సకాలంలో పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అనంతరం ద్రవ వ్యర్థాల నిర్వహణ కేంద్రం ను సందర్శించి, సహజ పద్ధతుల్లో సేంద్రియ ఎరువు తయారీకి సంబంధించిన మార్గదర్శకాలను సిబ్బందికి వివరించారు. వ్యర్థాల నుండి సహజసిద్ధంగా తయారయ్యే సేంద్రియ ఎరువుల వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడంతో పాటు, సేంద్రియ ఎరువుల తయారీ వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ఐకేపీ కేంద్రాన్ని సందర్శించి వరి ధాన్యం సేకరణ ప్రక్రియను పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, నిల్వ రవాణా ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నర్సరీని సందర్శించి మొక్కల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ప్రస్తుతం నెలకొన్న అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విస్తృత స్థాయిలో మొక్కలు నాటడం చేపట్టేందుకు ప్రజలను ప్రోత్సహించాలని సంబంధిత బృందానికి ఆదేశించారు. నర్సరీ నిర్వహణ, మొక్కల సంరక్షణ పచ్చదనం పరిరక్షణలో గ్రామ పంచాయతీ కార్యదర్శిని, వనసేవక్, ఫీల్డ్ అసిస్టెంట్ బృందం చేపడుతున్న కృషిని ఆమె అభినందించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కె. జితేందర్ రెడ్డి సంబంధిత అధికారులు,గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

## తండ్రికి తలకొరివి పెట్టిన తనయ

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 10 విజన్ ఆంధ్ర:** సంస్థాన్ నారాయణపురం మండలం లింగ వారి గూడెం కు చెందిన చిట్యాల సత్తిరెడ్డి (77) మరణించడంతో అతని కుమార్తె సరళ తండ్రి కి తలకొరివి పెట్టారు. సత్తిరెడ్డి గుండెపోటుతో మరణించినట్టు వైద్యులు ధ్రువీకరించారు. అతనికి కుమారులు లేకపోవడంతో అంత్యక్రియలను ఏకైక కుమార్తె పల్లె సరళ శాస్త్రోక్తంగా బుధవారం నిర్వహించారు. సత్తిరెడ్డి మృతికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన పార్థివ దేహం పై ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఉజ్జిని యాదగిరి రావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**బీబీనగర్, జూన్ 10 (విజన్ ఆంధ్ర)**



బీబీనగర్ మండల పరిధిలోని నెమరగోముల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ముగింపు గ్రామసభ సర్పంచ్ ఎర్రబోతు స్వర్ణలత కృష్ణ అధ్యక్షతన మండల స్థాయి అధికారులు...మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి,మండల తహశీల్దార్, మండల విద్యాధికారి,పంచాయితీ రాజ్ ఏఈ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ,వ్యవసాయ విస్తరణ అధికారి,మండల వైద్యాధికారి,మండల విద్యుత్ శాఖ ఎల్ఐ,పోలీస్ శాఖ అధికారులతో అవగాహన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎర్రబోతు స్వర్ణలత కృష్ణ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత,విద్య,అభివృద్ధి, బడి బాట,హెల్త్ క్యాంప్,రైతు సంక్షేమం,పశు పాడి అభివృద్ధి,సంక్షేమం,రోడ్డు భద్రతా ప్రమాణాలు,మహిళా సంఘాల అభివృద్ధి,కిశోర బాలికల అవగాహన సదస్సు వీటన్నిటిని నిర్వహించుకోవడం జరిగిందని,గ్రామ అభివృద్ధి ఒకరితో సాధ్యమయ్యే పని కాదని,అధికారుల,గ్రామ ప్రజల అందరి సహకారంతోటే సాధ్యమవుతుందని,అందరి సహకారంతో గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దుదామని అన్నారు.ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, మండల వైద్యాధికారి మనీషా మాట్లాడుతూ ఇంటి నుంచి చెత్త సేకరించే విషయంలో ప్రజలకు అవగాహన కల్పించి నాలుగు రకాలుగా చెత్తను విభజించి సేకరించాలని,రాబోయే నాలుగు నెలలు వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. దోమలు నిల్వ ఉండడం వల్ల,ఇండ్లలో నీరు నిల్వ ఉండడం వలన,ఈ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని,ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని నీరు అందులోకి వెళ్ళే విధంగా చూసుకోవడం ద్వారా దోమలు, జబ్బులు రాకుండా నివారించవచ్చని అన్నారు.ఎమ్మార్వో శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ నుంచి ఓటర్ జాబితా సవరణ నిర్వహించడం జరుగుతుందని దేశంలో ఒక వ్యక్తికి ఒకే చోట ఓటు ఉండాలని నిబంధన ఉంది కనుక,ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు ఉంటే గనుక వాటిని తొలగించడం తొలగించబడుతుందని, మరణించిన వారి ఓట్లు కూడా తొలగించడం జరుగుతుందన్నారు.సిఐ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గంజాయి గ్రామస్థాయిలో కూడా వ్యాపిస్తుందని,దానిని అరికట్టే విధంగా గంజాయిని ఎవరైతే వాడుతున్నారో వారి సమాచారం తమకు ఇవ్వాలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు. రోడ్డు భద్రతలో భాగంగా ప్రతి ఒక్కరు కూడా హెల్మెట్ తప్పకుండా వాడాలని హెల్మెట్ వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామ ప్రజలకు వివరించారు .కార్లలో ప్రయాణించేవారు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు.గ్రామంలో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినట్లయితే తమకు సమాచారం ఇస్తే వాటిని మూసి వేయించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ అన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,ఎస్సై రమేష్,గ్రామపంచాయతీ కార్యదర్శి భాస్కర్,పోలీస్ శాఖ సిబ్బంది,పాలకవర్గ సభ్యులు,ప్రజా ప్రతినిధులు,మహిళా సంఘాల మహిళలు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోని కలిసిన గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు

**మోతె, మే 10 విజన్ ఆంధ్ర:**



మోతె మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతన ఎంపీడీవో బి సందీప్ కుమార్ ని మోతె మండల గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు మర్యాదపూర్వకం కలిసి ఎంపీడీవో బి సందీప్ కుమార్ స్వాగతం పలికారు. కార్మికులను ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికులకి సకాలంలో జీతాలు అందే విధంగా గ్రామపంచాయతీ కార్మికులందరికీ కూడా ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పిస్తాం అని వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల రవిచంద్ర గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నవీలే నాగరాజు ఉపాధ్యక్షులు వట్టికూటి అవిలయ్య సలహాదారులు జలగం తిరపయ్య గజ్జి లింగయ్య సైలాబు వీరారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దేవాలయ భూమి కౌలు వేలం

**మునగాల, జూన్10 (విజన్ ఆంధ్ర)**



బరాఖత్ గూడెం గ్రామపంచాయితీ శివారులో గల స్వయంభూ శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన 25ఎకరాల దేవాలయ భూములకు 2026-27 సంవత్సరానికి గాను దేవాదాయధర్మాదాయ చట్టం ప్రకారం కౌలు వేలంపాట బుధవారం దేవాలయం ప్రాంగణంలో నిర్వహించారు.ఈ వేలం పాట దేవాలయ చైర్మన్ శ్రీనివాసరావు, ఈఓ సత్యనారాయణ సమక్షంలో నిర్వహించగా, సుమారు 400మందికి పైగా రైతులు వేలంపాట పాల్గొన్నారు. ఈ వేలం పాటలో దేవాలయానికి చెందిన 19ఎకరాల మెట్ట భూమిని గ్రామానికి చెందిన పొలదాసు వీరమ్మ, ఆరు ఎకరాల మాగాణి భూమిని గ్రామానికి చెందిన గడ్డం సుబ్బారావు దక్కించుకున్నారు. కౌలు వానాకాలం 12బస్తాల ధాన్యం (70కెజీలు), యాసంగి 11బస్తాల ధాన్యం (70కెజీలు )చొప్పున ఇచ్చే ఖరారు. అనంతరం దేవాలయ ఆవరణంలో పలువురు దాత ల సహాయంతో 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చల్లా గురవయ్య, దేవాలయ కమిటీ చైర్మన్ పోలిశెట్టి శ్రీనివాసరావు, ధర్మకర్తలు గోవింద రామారావు, గుడిపాటి వెంకటరమణ,ఇనుగుర్తి వీరాచారి, కొర్రా తులసి, వట్టె సైదులు, కొండా గోపయ్య, ఆలయ ప్రధాన అర్చకులు కందాళ శ్రీనివాసాచార్యులు, గ్రామపెద్దలు కాలె సామేలు, ఉప్పుల నాగిరెడ్డి, వీరారెడ్డి,ఏనుగుల నాగేశ్వరరావు, వేనేపల్లి రమేష్ బాబు,నరాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే వర్షాకాలంపై ఏడు అంశాల చర్చ

**పెన్‌పహాడ్, జూన్ 10 ( విజన్ ఆంధ్ర):**



మండల పరిధిలోని సింగరెడ్డిపాలెం, మహ్మదాపురం గ్రామాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి.సింగారెడ్డిపాలెంలో గ్రామ సర్పంచ్ వగ్గు కిరణ్ అధ్యక్షతన నిర్వహించిన సభలో, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాభివృద్ధి, ముందస్తు జాగ్రత్తలపై ప్రజాప్రతినిధులు, అధికారులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వగ్గు కిరణ్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు ప్రధానంగా ఏడు అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేసి, గ్రామసభలో చర్చించినట్లు పేర్కొన్నారు.మరోవైపు, మహ్మదాపురం గ్రామంలో ఉప సర్పంచ్ విజయ అధ్యక్షతన ప్రజాపాలన గ్రామసభ విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో ఏ. జానయ్య, ఏపీఓ రవి, సహాయ ఇంజనీర్,ఆర్ఐ రంజిత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి షేక్ అఖిల్, సంజయ్, మాజీ ఎంపీటీసీ కొండేటి పవన్, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా చాడ కరుణాకర్ రెడ్డి

**తుర్కపల్లి, జూన్ 10 (విజన్ ఆంధ్ర )**



తుర్కపల్లి మండలంలోని తిరుమలాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా చాడ కరుణాకర్ రెడ్డిని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు గ్రామంలోని కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీని బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తా అన్నారు ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు దానావాత్ శంకర్ నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మహిళా మండల శాఖ అధ్యక్షురాలు మమత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టు నాయక్, తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ దొనికిన రేణుక, వెంకటేష్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు వంగ నారాయణరెడ్డి మాజీ, సర్పంచ్ వంగ రాజి రెడ్డి మాజీ, ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు మండల నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' ప్రత్యేక సభలు

**చిట్యాల, జూన్ 10 (విజన్ ఆంధ్ర);**



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో బుధవారం నాడు 2,5,7,8,9,10వ వార్డుల్లో నిర్వహించిన ప్రత్యేక సభల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీత రమేష్ పాల్గొని మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రణాళిక ద్వారా వార్డుల్లో ఉన్న సమస్యలను క్షేత్రస్థాయి లో గుర్తించి, వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికా రు లు ప్రజలు సమన్వయంతో పనిచేయాలని కోరుతూ,వార్డుల అభివృద్ధిలో ప్రజలం దరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకా లు ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా అందేలా తాము కృషి చేస్తున్నామని ,ప్రజలు విన్నవించిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు,విద్యుత్ సమస్యలు,మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలను ఇప్పటికే నమోదు చేసుకున్నామని తెలిపారు.99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తామని,నిధులను సద్వినియోగం చేస్తూ నాణ్యమైన పనులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులను ఆదేశించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు,కమిషనర్ యు గురులింగం,వార్డు కౌన్సిలర్లు షబానా అజీమ్,డి లత రాజేష్,కె మోహన్,ఎ పరమేష్,ఎన్. శ్రీనివాస్,కో-ఆప్షన్ సభ్యులు పి అరుణాదేవి,షహాజాది బేగం ఇబ్రహీం,ఇమ్రాన్,బి సత్తయ్యతోముఖ్య నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## నేలమర్రి క్లస్టర్ ఏఈఓ గా సునీత బాధ్యతల స్వీకరణ

**మునగాల, జూన్10 (విజన్ ఆంధ్ర)**



మునగాల మండల పరిధిలోని నేలమర్రి వ్యవసాయ క్లస్టర్ కు నూతన ఏఈఓ గుగులోతు సునీత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన భవాని జజిరెడ్డిగూడెం మండలం, తిమ్మాపురం క్లస్టర్ కి బదిలీ పై వెళ్లగా ఆమె స్థానంలో యాదాద్రి భువనగిరి జిల్లా, బీబీనగర్ మండలం, వెంకిర్యాల క్లస్టర్ నుండి గుగులోతు సునీత బదిలీపై వచ్చారు. తాడ్వాయి, మాధవరం, నేలమర్రి రెవెన్యూ గ్రామాల రైతులు 7815961390 మొబైల్ నంబర్ ద్వారా సంప్రదించగలరు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఈఓ సునీత మాట్లాడుతూ క్లస్టర్ పరిధిలోని రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, రైతులను వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు తీసుకెళ్లేలా ప్రయత్నిస్తానని తెలిపారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక



## జెట్టి వెంకటరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

**మునగాల, జూన్10 (విజన్ ఆంధ్ర)**



జెట్టి వెంకట్ రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ చల్లా గురువయ్య అన్నారు. కోదాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,బరాఖత్ గూడెం గ్రామ బడుగు బలహీనవర్గాల ముద్దుబిడ్డ కి.శే.జెట్టి వెంకటరెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా బుధవారం బరాఖత్ గూడెం గ్రామపంచాయతీకార్యాలయంలోని వెంకట్ రెడ్డి విగ్రహానికి టిడిపి నాయకులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ గురవయ్య మాట్లాడుతూ జెట్టీ వెంకట్ రెడ్డి మరణం గ్రామానికి తీరని లోటని అన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు జెట్టి రామిరెడ్డి, నర్సిరెడ్డి, ప్రమీల, ఉప సర్పంచ్ శైలజ, గ్రామస్తులు ప్రదీప్,కోటియా మల్సూర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

**మునగాల, జూన్10 (విజన్ ఆంధ్ర)**



సర్పంచ్ లు ప్రభుత్వ సహకారంతో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలలని ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్ ఆన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల ముగింపు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలో విజయరాఘవపుం గ్రామంలో గ్రామ సర్పంచ్ సుంకర పిచ్చయ్య అద్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా రేపాల, నర్సింహులగూడెం, సీతానగరం, జగన్నాధపురం గ్రామాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ముగింపు గ్రామ సభలు నిర్వహించగా అయా గ్రామల సర్పంచ్ లు యం సత్యనారాయణ,కె ఇందిరా నర్సయ్య,బి వీరయ్య,బి యుమున, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఆయా గ్రామాల్లో అధికారులు ప్రగతి నివేదికలను సభకు చదివి వినిపించారు. రాబోయే వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రత పాటించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తాసిల్దార్ సరిత, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ నరేష్, వ్యవసాయ మండల విస్తరణ అధికారి బి రాజు,ఆర్ఐ రామారావు, మంజుల, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, మండల విద్యుత్ శాఖ అధికారి ఏఈ వికాస్, ఎపిఓ శైలజా, వైద్య ఆరోగ్య శాఖ అధికారి వినయ్ కుమార్, రామకృష్ణ, గ్రామ ఉప సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి,పాలక వర్గం సభ్యులు గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

**ఆత్మకూర్(ఎం), జూన్ 10 (విజన్ ఆంధ్ర)**



నూతన విద్యా సంవత్సరం జయశంకర్ బడిబాట కార్యక్రమం పోతిరెడ్డిపల్లి గ్రామంలో పాఠశాలలో సిబ్బంది నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ పాల్గొని వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అందిస్తుంది విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో మీడియా పాత్ర కీలకం

**నార్కట్ పల్లి, జూన్ 10(విజన్ ఆంధ్ర ):**



తెలంగాణ రాష్ట్ర అస్తిత్వం కోసం జరిగిన దీర్ఘ కాలిక ప్రజా పోరాటంలో మీడియా అత్యంత ప్రభావవంతమైన పాత్ర పోషించిందని ఆంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, ప్రొఫెసర్ శ్రీనివాస్ వడ్డానం అన్నారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ, నల్గొండ చరిత్ర విభాగం ఆధ్వర్యంలో, “తెలంగాణ ఉద్యమంలో మీడియా పాత్ర” అనే అంశంపై ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రశ్నను కేవలం రాజకీయ వేదికలకే పరిమితం కాకుండా, గ్రామ గ్రామాలకు తీసుకువెళ్లి అక్కడి సామాన్య ప్రజల గుండెల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన శక్తిగా మీడియా నిలిచిందన్నారు. “తెలంగాణ అస్తిత్వా న్ని గ్రామాలు, బస్తీలు, విద్యార్థి వసతి గృహాలు, యూనివర్సిటీ వరకు తీసుకెళ్లి, నిరంతర ప్రసారాలతో ప్రజల్లో చైతన్యాన్ని మేల్కొలిపి, తెలంగాణ సాధన వరకు మీడియా తన వంతు కృషిని నిర్విరామంగా కొనసాగించిందన్నారు. ప్రత్యేకించి హైదరాబాద్, వరంగల్, నల్గొండ సహా రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయ కేంద్రాల్లో విద్యార్థుల నేతృత్వంలో జరిగిన భారీఆందోళనలకు ఎలక్ట్రానిక్, ప్రింట్, న్యూ మీడియా సంపూర్ణ సహకారం అందించిందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి విలువలను, వారి ఆకాంక్షల ను సమాజం ముందుకు తీసుకువెళ్లే బాధ్యతగానూ మీడియా ముందుండి పాత్ర పోషించిందని, “తమ పోరాటం గుర్తిస్తున్నారని చూసినప్పుడు విద్యార్థుల మనోధైర్యానికి మీడియా మరింత ధైర్యాన్ని నింపింది” అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షను సజీవంగా ఉంచుతూ, దాని మీద దేశవ్యాప్తంగా చర్చకు వేదికలు కల్పిస్తూ, ఆకాంక్షను నిరంతరం రగిలించడంలో మీడియా ఒక ఉత్ప్రేరక శక్తిగా పనిచేసిందని ప్రొఫెసర్ శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. కేవలం వార్తల్ని అందించడం మాత్రమే కాదు, ప్రజాభిప్రాయాన్ని మలచడం, నిర్ణేతలపై ఒత్తిడి సృష్టించడం, ప్రాంతీ య స్వాభిమానాన్ని నిర్మించడం వంటి బహుముఖ పాత్రలను కూడ మీడియా సమర్థంగా నిర్వర్తించిందని ఆయన అన్నారు. ప్రొఫెసర్ వడ్డానం మాట్లాడుతూ, “సమాచారం ఇవ్వడం, ప్రభావితం చేయడం, ఎడ్యుకేట్ చేయడం అనే పరిమితిని దాటి, మీడియా ఒక శక్తివంతమైన అడ్వకేసి వేదికగా, ప్రజల ఆకాంక్షలను విధాన రూపకల్పన స్థాయికి తీసుకువెళ్లిన అరుదైన ఉద్య మం తెలంగాణ” అని విశ్లేషించారు. రాష్ట్ర విభజన ప్రశ్నపై జాతీయ మీడియా తరచుగా కనీసం మిక్సడ్ సిగ్నల్స్ ఇస్తున్న సమయంలో, తెలంగాణ ప్రాంతీయమీడియా నిరంతరం ఉద్యమానికి వాణిగా మారి, ఆత్మగౌరవానికి అద్దంపట్టిందని ఆయన గుర్తుచేశారు. న్యూ మీడియా, సోషల్ మీడియా, మొబైల్ ఫోన్ సందేశాలు, బ్లాగులు, యూట్యూబ్ ఛానెల్‌లు వంటి వేదికల వినియోగం వల్ల యువతలో ప్రాంతీయ ఐక్యత, సమన్వయం పెరిగిందని, టెలివిజన్ చర్చలు, ప్రత్యేక కార్యక్రమాలు తెలంగాణ వాదనను ఆధారాలతో ప్రజల ముందుంచాయని ఆయన వివరించారు. “పబ్లిక్ స్ఫియర్”ను విస్తరించి, ప్రజాస్వామ్య సంభాషణకు మీడియా కొత్త దారులు తీర్చిందని ఆయన పేర్కొన్నారు. సోషల్ మీడియా యుగంలో ప్రతి విద్యార్థి వ్రాయగలిగే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా అరుణప్రియ, చరిత్ర విభాగం బి ఓ ఎస్ ఆచార్య విజయబాబు, ఆచార్య శ్రీనివాస్, కార్యక్రమ సమన్వయకర్త డా పనస రామకృష్ణ, డా శరీఫ్, డా శ్రీనివాస్, వివేక్.. పాల్గొన్నారు.

## అనంతగిరి శివాలయంలో ప్రత్యేక పూజలు.

**అనంతగిరి, జూన్ 10 (విజన్ ఆంధ్ర):**



దేశ ప్రధానిగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై 4390 రోజుల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు తెలుపుతూ అనంతగిరి మండలంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోదీ పేరున అర్చనలు, అభిషేకాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ బాబు ,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెలువోలు చిట్టిబాబు, కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి కనకాల నారాయణ, నవీన్, ఉదయ్, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## నేడు నాటిన మొక్కే రేపటి జీవనాధారం

**గరిడేపల్లి, జూన్ 10: విజన్ ఆంధ్ర**



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని మాజీ జెడ్పీటీసీ గరిడేపల్లి ఎస్సై బి శ్రీకాంత్ గౌడ్ అన్నారు బుధవారం గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఆవరణలో నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పెండెం శ్రీనివాస్ గౌడ్ మాజీ జెడ్పిటిసి ఎంపీడీవో సరోజ, వైద్యాధికారి డాక్టర్ వి. నరేష్, సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ, ఉప సర్పంచ్ సంజీవ్‌తో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు చెట్ల పెంపకం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు పెరిగితేనే స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం, భవిష్యత్ తరాలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందుతాయని తెలిపారు.కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మొక్కల సంరక్షణకు అందరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## పున్న కైలాష్ పుట్టినరోజున అన్నదానం

**నార్కెట్ పల్లి, జూన్ 10(విజన్ ఆంధ్ర ):**



నల్గొండ డి సి సి పున్న కైలాష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన ఆత్మీయులు పల్ల రవితేజ , దామనూరి అశోక్ , రాధారాపు దశరథ , గౌడుగు అనిల్ కుమార్ ల ఆధ్వర్యం లో అన్నదానం కార్యక్రమం నిత్యం ఉచిత భోజనం మనం స్వచ్ఛంద సంస్థ లో 582 రోజున నిరుపేదలకు నిస్సహాయ్యులకు బిక్షాటన చేసేవారికి బాటసారులకు చికెన్ బిర్యానీతో అన్నదానం జరిపించారు.గురువు పున్న కైలాష్ ఎంతోమంది కుటుంబం లో వెలుగులు నింపిన నాయకుడికి పేరు మీదిగా అన్నదానం చేపియడం సంతోషంగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోడుగు అనిల్ కుమార్ మాట్లాడుతూ మా యొక్క ప్రతి ముఖ్యమైన రోజులని ప్రతి చోట నిరుపేదల ఆకలి తీర్చటానికే మాత్రమే ఇష్టపడతాము .ఈ సృష్టిలో ఆకలి కీ మించిన లోటు ఇంకోటి ఉండదు అని నమ్మే వ్యక్తిత్వం మాది .ఆకలి తో ఎవ్వరు చనిపోవద్దు అని కోరాడు.కార్యక్రమంలో వడ్డేపల్లి మోజేష్ ,జిట్ట శ్రీకాంత్ , బోడ నందు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులను చీరలు పంపిణీ

**సంస్థాన్ నారాయణపురం,జూన్ 10 విజన్ ఆంధ్ర:**



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలను మునుగోడు నియోజకవర్గం ముస్లిం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్ ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులను సన్మానించి చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎం,డి రహీం షరీఫ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ల కొరకు నిరంతరం పోరాటం చేస్తూ ప్రభుత్వాల నుండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న వ్యక్తి జాజుల శ్రీనివాస్ గౌడ్ అని అన్నారు.రాబోయే రోజులలో శ్రీనివాస్ గౌడ్ అత్యున్నత పదవులు పొందాలని ప్రజా సంక్షేమం కోసం పోరాడాలని ఆయన చేస్తున్న ఉద్యమానికి బడుగు బలహీన వర్గాలు బీసీ సంఘం నాయకులకు నా సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు.

# వేగంగా వెళ్లడం కాదు..క్షేమంగా చేరుకోవడమే ముఖ్యం

**టెక్నికల్ సర్వీస్ డీజీపీ వి.వి. శ్రీనివాస్ రావు**
**అరైవ్ అలైవ్.. ప్రాణాలు కాపాడుకుందాం**
**వెలిమినేడులో రోడ్డు భద్రతపై పోలీస్ బాట**
**నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తోనే పెరిగిన ప్రమాదాలు**
**గోల్డెన్ అవర్‌తో ప్రాణాలను కాపాడుకోవచ్చు: జిల్లా ఎస్పీ**

చిట్యాల, జూన్ 10 (విజన్ ఆంధ్ర):

వేగం కంటే ప్రాణాలతో సురక్షితంగా గమ్యానికి చేరుకోవడమే ముఖ్యమని టెక్నికల్ సర్వీసెస్ డీజీపీ వి.వి. శ్రీనివాస్ రావు ఐపీఎస్ అన్నారు. ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి పాల్గొన్న డీజీపీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు ప్రతి కుటుంబాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయని, ఒక కుటుంబ పెద్దను కోల్పోతే ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి, పిల్లల భవిష్యత్తు పూర్తిగా దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమయం లేదనే తొందర, నిర్లక్ష్యపు డ్రైవింగ్, అధిక వేగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా యువతలో పెరుగుతున్న ఓవర్ కాన్ఫిడెన్స్, హెల్మెట్ లేని ప్రయాణం మరణాల రేటును పెంచుతున్నాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్‌లో మొబైల్ వాడకం ప్రాణాంతకమని ఆయన పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన మొదటి గంటను "గోల్డెన్ అవర్"గా అభివర్ణించిన ఆయన, ఆ సమయంలో చికిత్స అందేలా చూడాలని, ప్రమాద బాధితులకు రూ. 1,50,000 వరకు క్యాష్‌లెస్ చికిత్స అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడిని ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలను కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుందని, దీన్నే 'గోల్డెన్ అవర్'గా పరిగణించాలని సూచించారు. అధిక వేగం, తప్పు దారిలో వాహనాలు నడపడం వల్ల 90 శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడపాలని కోరారు. ఇక జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, వెలిమినేడు గ్రామంలో చేపట్టిన ప్రత్యేక చర్యలు, ఇంజనీరింగ్ మార్పులు, అవగాహన కార్యక్రమాల వల్ల



2023లో 16గా ఉన్న మరణాల సంఖ్య, ఈ ఏడాది ఇప్పటివరకు కేవలం ఇద్దరికి మాత్రమే పరిమితమైందని వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ, "మనం జాగ్రత్తగా ఉన్నా ఎదుటివారి నిర్లక్ష్యం ప్రమాదానికి కారణమవుతుంది, అందుకే ప్రతి ఒక్కరూ 'డిఫెన్సివ్ డ్రైవింగ్' నేర్చుకోవాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెలిమినేడు సర్పంచ్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ, ఇకపై గ్రామంలో ఎవరూ హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపకూడదని గ్రామస్థులతో కలిసి తీర్మానం చేశారు. అనంతరం డీజీపీ, ఎస్పీలు గ్రామ ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని సందర్శించి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రేమ్ కరుణ్ రెడ్డి, నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, ఎస్బి సీఐ ఆది రెడ్డి, నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, ఎమ్మార్వో విజయ్ కుమార్, ఎంపీడీవో మనోహర్, ఏం సి చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, ఎంపీఓ కోటేష్, ఎస్ఐలు రవి కుమార్, విష్ణు, డిటిఆర్బి రిటైర్డ్ సీఐ అంజయ్య, గ్రామ ఉపసర్పంచ్ అంతటి స్వప్న సత్తయ్య గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ డైరెక్టర్ పిశాటి భీష్మారెడ్డి, సర్పంచ్ లు మిర్యాల వెంకటేశం, బత్తుల ప్రసన్న నరసింహ గౌడ్, అదనపు ఆర్ ఐ అమర్నాథ్ రెడ్డి, నాయకులు అంతటి నరసింహ గౌడ్, సుర్కంటి సత్తిరెడ్డి, కొంపెల్లి వెంకట్ రెడ్డి, చీమల వీరేశం, కాటం సత్తయ్య, అంశాల సత్యనారాయణ, గోలి గణేష్, గోలి మహేష్, గోలి నరేష్, పంచాయతీ కార్యదర్శి తాటికొండ లింగస్వామి, పలువురు అధికారులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థి చదువుకు వేముల వీరేశం చేయూత

నార్కట్ పల్లి,జూన్ 10 (విజన్ ఆంధ్ర ):



నార్కట్ పల్లి మండలంలోని చిన్న తుమ్మలగూడెం గ్రామానికి చెందిన చింత సుజాత, సత్యనారాయణ ల కుమార్తె చింత అంజలి పారామెడికల్ రేడియాలజీ చదువుటకు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఆ గ్రామ మాజీ సర్పంచ్ దాసరి రాజు విషయాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశంకి తెలియపరుచుగా వెంటనే స్పందించి తన చదువు నిమిత్తం ఖర్చును రూ.50 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ లింగారెడ్డి, మాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ లచ్చి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ,మల్లయ్య, ఉప సర్పంచ్ శ్వేత సురేందర్ రెడ్డి, వి డి సభ్యులు పరమేశ్వర్ రెడ్డి, చింత పరమేష్,వస్కుల శ్రీను,గత పార్టీ ఇంది రమ్మ, వస్కుల నరసింహ, దుర్గయ్య, మహేష్, ప్రవీణ్ లు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.

అనంతగిరి, జూన్ 10 (విజన్ ఆంధ్ర):



అనంతగిరి మండలం వెంకటరామాపురం గ్రామంలో గ్రామపంచాయతీ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాటర్ పైప్‌లైన్లకు అనుమతి లేకుండా మోటార్లు ఏర్పాటు చేసి నీటిని వృథా చేస్తున్న వారిపై గ్రామపంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు.గ్రామంలోని పదో వార్డులో గ్రామ కార్యదర్శి నాగలక్ష్మి, గ్రామ సర్పంచ్ బొల్లికొండ జయరాజ్ ఆధ్వర్యంలో ఇంటింటి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ నీటి పైప్‌లైన్లకు అక్రమంగా మోటార్లు బిగించి నీటిని అధికంగా వినియోగిస్తున్నట్లు గుర్తించిన ఇంటి యజమానులకు నోటీసులు జారీ చేసి, మోటార్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి నాగలక్ష్మి మాట్లాడుతూ, గ్రామంలో తాగునీటి సరఫరాకు అంతరాయం కలిగించే విధంగా ఎవరూ వ్యవహరించరాదని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా మోటార్లు ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు.గ్రామ సర్పంచ్ బొల్లికొండ జయరాజ్ మాట్లాడుతూ, గ్రామంలో ప్రతి కుటుంబానికి సమానంగా తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ తనిఖీలు చేపట్టామని చెప్పారు. త్వరలో గ్రామంలోని అన్ని వార్డుల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమ కనెక్షన్లు, మోటార్లపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు పర్వతం కవిత–శ్రీను, గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలో పారదర్శక పాలన, తాగునీటి పరిరక్షణ కోసం చర్యలు చేపట్టిన కార్యదర్శి నాగలక్ష్మి, సర్పంచ్ జయరాజ్‌లను గ్రామ ప్రజలు అభినందించారు.

## ఈనెల 17న నల్గొండకు సీఎం రేవంత్ రెడ్డి

**రూ.13 వేల కోట్లతో 'హ్యాం రోడ్ల' పనులకు శంకుస్థాపన:**
**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.**

**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, జూన్10 (విజన్ ఆంధ్ర)**



ఈనెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాకు రానున్నట్లు రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాన్యం చెల్క ఉర్దూ మీడియం ప్రైమరీ పాఠశాల పనులకు శంకుస్థాపన చేసిన అనంతరంమీడియాప్రతినిధులతో మాటాడారు.రాష్ట్రంలో సుమారు రూ. 13,000 కోట్లతో 'హ్యాం రోడ్లను' నిర్మించనున్నామని మంత్రి తెలిపారు.ఇందులో భాగంగా 6,300 కిలో మీటర్ల రోడ్లను డబుల్ రోడ్డుగా మార్చేందుకు టెండర్లు పిలిచామని,పనులు కూడా ప్రారంభిస్తామని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల 17న సాయంత్రం కనగల్ సమీపంలో హ్యాం రోడ్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారని, అనంతరం ధర్వేశిపురం ఎల్లమ్మను దర్శించుకుంటారని తెలిపారు.పంచాయతీరాజ్‌కు సంబంధించి మరో రూ.7,000 కోట్లతో నూతన రహదారులు నిర్మించనున్నట్లు చెప్పారు.హ్యాం రోడ్లలో భాగంగా మొదటి ప్యాకేజీ కింద సీఆర్ఎఫ్ ద్వారా రూ.300 కోట్లతో ధర్వేశిపురం నుండి గుర్రంపోడు,కొండమల్లేపల్లి నుండి డిండి వరకు డబుల్ రోడ్డు చేపట్టామని,మొత్తం 34 ప్యాకేజీలుగా విభజించామని మంత్రి వెల్లడించారు .రూ. 13,000 కోట్ల పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.శంకుస్థాపన అనంతరం తెలంగాణలోనే భారీ బహిరంగ సభను కనగల్ సమీపంలో ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు.డబుల్ రోడ్ల నిర్మాణం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గడమే కాకుండా పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని,దీంతో యువతకు ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు.నల్గొండతో పాటు వలిగొండ, ఆలేరు తదితర ప్రాంతాలకు కూడా రూ.600 కోట్లతో రోడ్లు నిర్మించనున్నామని తెలిపారు. అలాగే నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌లో రూ.125 కోట్లతో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌కు ఈ వారంలో టెండర్లు పిలవనున్నామని,నల్గొండ పట్టణాన్ని తెలంగాణలోనే నంబర్ వన్‌గా తీర్చిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు.

## జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతాం

మిర్యాలగూడ, జూన్ 10 ( విజన్ ఆంధ్ర ):




జర్నలిస్టుల సమస్యల పై నిరంతరం అలుపెరుగని పోరాటం చేసే ఏకైక సంస్థ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అని కేంద్ర,రాష్ట్ర కమిటీ సభ్యులు గుండా మహేష్, గుండెపురి వెంకన్నలు అన్నారు. బుధవారం పట్టణంలోని బీసీ భవన్ లో టి డబ్ల్యూ జేఎఫ్ జిల్లా అధ్యక్షుడు అయుబ్ అధ్యక్షతన జరిగిన డివిజన్ కమిటీ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాటడ్లాడుతూ మిర్యాలగూడ లో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు దక్కాలని అనేక రకాలుగా పోరాడి సాధించిన ఘనత టి డబ్ల్యూ జేఎఫ్ దే నన్నారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా సుమారు 80 మంది కి పైగా ఇంటి స్థలాలు ఇప్పించడం జరిగిందన్నారు. అదే ఇళ్ల స్థలాలలో స్థానిక శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి ని ఒప్పించి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. దీనితోపాటు జర్నలిస్టులుగా మధ్యతరగతి జీవితాలతో తల్లడిల్లే విలేకరుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50శాతం ఫీజు రాయితీ ఇప్పించేలా పోరాడుతా మన్నారు. అదేవిధంగా ఐఎంఐ బాధ్యులతో మాట్లాడి వైద్య సేవలు 50 శాతం రాయితీ ఇప్పించేలా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ చెన్నూరి రవికుమార్ తన పాఠశాలలో ఒకటి నుంచి ఏడో తరగతి వరకు చదివే జర్నలిస్టుల పిల్లలకు నూరు శాతం ఫీజు రాయితీ ఇస్తానని, అదేవిధంగా తాను డైరెక్టర్ గా ఉన్న హౌసింగ్ బోర్డు లోని లిటిల్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 50 శాతం జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేయటం గమనార్హం. త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో సభ్యత్వాలు పూర్తిచేసి నూతన కమిటీలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మంద సైదులు, గద్దల జయరాజ్, గౌరవ అధ్యక్షుడు ఖాజా హమీదుద్దీన్, సీనియర్ విలేకరులు పాలకూరి నాగరాజు, మనోజ్ కుమార్, అరుణ్ కుమార్, కందుల రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

చండూర్,జూన్ 10 (విజన్ ఆంధ్ర)



బీజేపీ రాష్ట్ర నాయకులు, మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం చండూర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు.పార్టీ సిద్ధాంతాల కోసం నిరంతరం శ్రమించే నిరంతర పోరాట యోధుడు, ప్రజా సేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న వ్యక్తి మనోహర్ రెడ్డి గారని కొనియాడారు.తెలంగాణలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేస్తున్న వ్యక్తి ఆయన అని అన్నారు.అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి,బీజేపీ జిల్లా నాయకులు బోడ ఆంజనేయులు,అనేపర్తి యాదగిరి,రావిరాల శ్రీను, తడకమల్ల శ్రీధర్,ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి,సోమశంకర్,బీజేవైఎం రాష్ట్ర నాయకులు పేర్ల గణేష్, మండల నాయకులు ధోటి కిరణ్,గొల్లూరి వెంకన్న, భూతరాజు రాజశేఖర్, భూతరాజు వేణు,నర్సింహ పాల్గొన్నారు.